ఎమ్మెల్యే అన్నాకి శుభాకాంక్షలు తెలిపిన సీఐ,ఎస్సైలు

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబుని మార్కాపురంలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే అన్నాని కలిసి కేక్ కట్ చేసి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు గిద్దలూరు సిఐ యండీ ఫిరోజ్ ఆధ్వర్యంలో కొమరోలు ఎస్సై ఏ సుబ్బరాజు, గిద్దలూరు ఎస్సై బ్రహ్మనాయుడు, రాచర్ల ఎస్సై వి.మహేష్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

ఎస్టీయూ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎస్టీఓ

విశాలాంధ్ర-చీరాల : నూతన సంవత్సర ఎస్టీయు డైరీ, క్యాలెండర్లను చీరాల సబ్ ట్రెజరీ అధికారిణి శ్రీమతి కె భాగ్యలక్ష్మి ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో అందరికి మేలు జరగాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్టీయు జిల్లా ఆర్థిక కార్యదర్శి ప్రభా కరరావు, రాష్ట్ర కౌన్సిలర్ శివవరప్రసాద్, చీరాల బాద్యులు ఏసురత్నం, రమేష్, వెంక టేశ్వర్లు, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటా

- కందుకూరు ఘటన బాధాకరం
- ఈదుమూరి రాజేశ్వరి కుటుంబ సభ్యులకు టీడీపీ అధినేత చంద్రబాబు పరామర్శ
- బాధిత కుటుంబానికి 15లక్షల చెక్ అందజేత
- పార్టీ నాయకుల తరుపున మరో 10.50లక్షలకు హామీ

విశాలాంధ్ర-కొండపి : ప్రమాదవ శాత్తు కందుకూరు పట్టణంలో నారా చంద్రబాబు నాయుడు రోడ్ షోలో తొక్కిసలాటలో మృతి చెందిన ఈదుమూరి రాజేశ్వరి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా టీడీపీ ఉంటుందని ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. శనివారం ఆయన తొక్కి సలాటలో మరణించిన ఈదుమూరి రాజేశ్వరి స్వగ్రామమైన ప్రకాశం జిల్లా, కొండపి నియోజకవర్గం, కొండపి మండలం పెట్లూరు గ్రామంలో ఆమె స్వగృహానికి వెళ్లి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ తరుపున తనవంతు సహాయంగా 15లక్షల రూపాయల చెక్కును అందజేశారు. పార్టీ నాయకుల తరుపున మరో 10.50లక్షలు అందేలా తగిన ఏర్పాట్లు చేస్తానని అన్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎంత అప్రమత్తతో ఉన్నా ఇలాంటివి జరగడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు అండగా నిలబడతానని హామీ ఇచ్చారు.

పోలీసులు తగిన భద్రత కల్పించకపోవడం వలనే..

రాష్ట్రంలో అరాచక పాలనను పారద్రోలేందుకు ఉద్యమం చేస్తున్నానని, మరణించిన వారు పార్టీ కోసం సమీదలుగా మారారని అన్నారు. ఈ సంఘటనపై ఎవరినీ నిందించబోనని, తగిన భద్రత ఏర్పాటు చేయవలసిన పోలీసులు భద్రత పరిరక్షణలో విఫలమయ్యారని ఆరోపించారు.

రైతులతో మాట మంతి :

మార్గమధ్యంలో కొండపి మండలం కట్టవారిపాలెం గ్రామంలో పొగాకు రైతులతో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కొంత సమయం మాట్లాడారు. రైతులందరకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేవా అడిగి తెలుసుకున్నారు. ఇటీవల మాండుస్ తుపాను నష్ట పొలాలను పరిశీలించారు. రైతులకు టీడీపీ అండగా ఉంటుందని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొండపి శాసనసభ్యులు డోలా బాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దామచర్ల సత్య,ఎర్రగొండ పాలెం మాజీ శాసన సభ్యులు పాలపర్తి డేవిడ్ రాజు, పెట్లూరు గ్రామ సర్పంచ్ ఆరితోటి ఝాన్సీ రాణి, యేసురత్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆరితోటి బాబు రావు, ఐనంపూడి రమేష్ పాల్గొన్నారు.

న్యూ ఇయర్ సందడి

విశాలాంధ-ఒంగోలు టౌన్ :

జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కొత్త సంవత్సరానికి ప్రజలు ఉత్సాహంగా పలికారు. కష్టాలు, సుఖాల మధ్య ముగిసిపోయిన 2022కు వీడ్కోలు పలుకుతూ 2023కు స్వాగతం పలుకుతూ యువత కేరింతలు కొట్టారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు నింపాలని కొత్త మార్పులు తీసుకు రావాలని ఆకాంక్షిస్తూ ఒకరికొకరు న్యూ ఇయర్ శుభాకాంక్షలు అంటూ అలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. న్యూ ఇయర్ సందర్భంగా జిల్లాలోని చర్చిలు, దేవాలయాల్లో ఆధ్యాత్మికత ఉట్టిపడింది. ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నారు. కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ యువత మరింత జోష్‌తో సంబరాలు జరుపు కున్నారు. ప్రభుత్వం కూడా వైన్ షాపులకు, బార్ అండ్ రెస్టారెంట్‌లకు 12 గంటల వరకు అనుమతులు ఇవ్వ డంతో కుర్రోళ్లు రోడ్లమీద ఉత్సాహంగా కన్పించారు. జిల్లా కేంద్రమైన ఒంగో లుతో పాటు మార్కాపురం, అద్దంకి, దర్శి, కనిగిరి, గిద్దలూరు, యర్రగొండ పాలెం ప్రాంతాల్లో షాపులన్నీ కిటకిట లాడాయి. ప్రత్యేక కేక్‌లు, స్వీట్లు, దుకాణాలు వెలిశాయి. రాయితీలతో ప్రత్యేక బిర్యాని పాయింట్లను ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి ఒంటిగంట వరకు ఒంగోలులో న్యూ ఇయర్ సంబరాల వేడుకలు స్పష్టంగా కన్పించాయి.

ఇక రాజకీయ నాయకుల ఇళ్ల వద్ద పెద్ద పెద్ద ఫ్లెక్సీలు వెలిశాయి. న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియచేస్తూ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ముందస్తుగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసరెడ్డి, శిద్దా రాఘవరావు, ఎమ్మె ల్యేలు ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, మద్దిశెట్టి వేణుగోపాల్, అన్నా రాంబాబు, కుందూరు నాగార్జు నరెడ్డి, బుర్ర మధుసూదన్ యాదవ్, డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్, మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ నాయకుల ఇళ్ల వద్ద ఆయా రాజకీయ పార్టీ ప్రధాన కార్యాలయాల వద్ద అర్ధరాత్రి 12 గంటలకు ప్రత్యేక కేక్ కటింగ్ చేసి న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. ఎక్కడికక్కడ నూతన సంవత్సర వేడుకలు స్పష్టంగా కన్పించాయి.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌చ2 మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసేకెళ్లి 2024 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శనివారం గిద్దలూరులోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో రాచర్ల మండలం, గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని నూతన సచివాలయ కన్వీనర్‌లు, వాలంటీర్ల సమావేశంలో ఎమ్మెల్యే అన్నా పాల్గొని మాట్లాడారు. సీయం జగనన్న గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేశారన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జగనన్న ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నరన్నారు. గ్రామాల్లోని ప్రతి వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ నేతలు చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టెందుకు సిద్దంగా ఉండాల న్నారు. అన్ని వర్గాల వారు కలసి రాబోయే ఎన్నికల్లో జగనన్న ను మళ్ళీ సీఏం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పరిశీలకులు బంగారు శీనయ్య, వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీపీలు, జడ్పిటీసీ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ తెలుగు యువత కార్యవర్గం నియామకం

ప్రధాన కార్యదర్శి అనిల్

విశాలాంధ్ర-యద్దనపూడి : మండల తెలుగు యువత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా, యద్దనపూడికి చెందిన కవల నాగరాజు అధ్యక్షులుగా ఎంపిక కాగా ప్రధాన కార్యదర్శులుగా పూనూ రుకు చెందిన ఈదర అనిల్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతన కమిటీని తెదేపా బాపట్ల అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆమోదించారని మండల పార్టీ అధ్యక్షుడు నల్లపునేని రంగయ్య చౌదరి తెలిపారు. ఉపాధ్యక్షులుగా అనంతవరంకు చెందిన బత్తినేని రవీంద్ర, పోలూరు గ్రామానికి చెందిన నాదెండ్ల నాగబాబు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా యద్దనపూడి గ్రామానికి చెందిన సూరిశెట్టి సతీష్, పోలూరు గ్రామానికి చెందిన గనిపిశెట్టి బాలకృష్ణ గన్నవరం గ్రామానికి చెందిన పఠాన్ చిన్న నాగూర్‌వలి, కార్యదర్శులుగా జి సూరవరం పల్లి గ్రామానికి చెందిన దామిశెట్టి కళ్యాణ్ బాబు, చింతపల్లి పాడు గ్రామానికి చెందిన జంపాని రమేష్, జాగర్లమూడి గ్రామానికి చెందిన జెట్టి నవీన్‌బాబు కార్యవర్గ సభ్యులుగా అనంతవరం గ్రామానికి చెందిన మండవ వెంకటేశ్వరరావు శ్యామలవారిపాలెం గ్రామానికి చెందిన గంగిరెడ్డి వెంకటరెడ్డి, చిమటవారిపాలెం గ్రామానికి చెందిన గండు గోపికృష్ణ నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. సమన్వయంతో పని చేయాలన్నారు. పార్టీ పూర్వవైభవానికి నూతన కమిటీ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కనపర్తి నాగేశ్వరరావు గుదే తారక రామారావు, రాయపాటి సీతయ్య, కే వంశీ, ఈరప్పనేని వాసు, బత్తుల కోటేశ్వరరావు, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-పెద్దారవీడు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎండిఓ రాజకుమార్ శనివారం తనిఖీ చేశారు. లేబర్ రూమ్ కాన్పులగది వార్డు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తపరిచారు. ఎండిఓ మాట్లాడుతూ ప్రసవాలు ఎక్కువగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగే విధంగా చూడాలని ప్రతి కాన్పు ఆరోగ్య శ్రీ పథకం కింద వచ్చేట్టు చూడాలని వైద్య అధికారి డాక్టర్ ఎం వెంకటేశ్వర్‌రావుని కోరారు. అదేవిధంగా అన్ని గ్రామాల్లోనూ పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు వారికి కేటాయించిన హెల్త్ ఐడిలు త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేసినారు.

మనోహర్‌రెడ్డి వైద్య సేవలు ఆదర్శనీయం

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి మనోహర్‌రెడ్డి చేసిన సేవలు ఇతరులకు ఆదర్శనీయమని వైద్యాధికారిని వి జ్యోతి అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం బదిలీపై వెళ్లిన మనోహర్‌రెడ్డికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. సిబ్బంది పూలమాలతో దుశ్యాలువాతో ఘనంగా సన్మానించారు. ఎలాంటి సమస్య తలెత్తిన అధికారుల సలహాలు సూచనలను తీసుకొని సమస్యను సామరస్యంగా పరిష్కరిం చడంలో నిష్ణాతుడు అన్నారు. తోటి సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా సహాయ సహకారాలు అందించి వారి మన్ననలు పొందారు అన్నారు. నాలుగేళ్ల పాటు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి ఆదరాభిమానాలు పొందారన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను సాధించడంలో సిబ్బందిని సమన్వయం చేసి హాస్పిటల్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారన్నారు. కోవిడ్ సమయంలో చాక చక్యంగా వ్యవహరించి అనేకమంది కోవిడ్ బాధితులకు ప్రత్యేక చికిత్సలు అందించి వారికి చేదోడు వాదోడుగా నిలిచారన్నారు. వైద్యాధికారిని ఎం జాస్మిన్ మాట్లాడుతూ రోగుల పట్ల ఎంతో సహనంతో ఓర్పుతో వైద్య సేవలు అందించేవారన్నారు. ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న సబ్ సెంటర్లను సందర్శిస్తూ సిబ్బందికి సలహాలు ఇచ్చేవారన్నారు. ముందుగా సిబ్బంది పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. వైద్యాధికారిని ఎం జాస్మిన్, సిహెచ్ఓ నారాయణ, సీనియర్ అసిస్టెంట్ ప్రభుదాసు, హెచ్ఓ కన్యాకుమారి, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, దిలీప్, సురేంద్ర సాగర్, నాగార్జున, యుగంధర్, ప్రభావతి సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యాధికారిణి జ్యోతి

లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-సీఎస్‌పురం :

జనవరి 27 నుంచి యువ నాయకులు నారా లోకేష్ తలపెట్టిన యువదళం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల టీడీపీ అధ్యక్షులు బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) కోరారు. శనివారం మండల టీడీపీ కార్యాలయంలో వెంకటేశ్వర్లు మాట్లా డుతూ నారా లోకేష్ 400 రోజులు 4వేల కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించ బోతున్నట్లు తెలిపారు. సీఎం జగన్మో హన్‌రెడ్డి నిర్లక్ష్యంతో ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన పాలన తీరును చూసి అన్ని వర్గాల వారు అసహ్యించు కుంటున్నారని, ప్రజలు విసికిపోయారని అన్నారు. పరిశ్రమలు మన రాష్ట్రానికి వచ్చినవి కూడా పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నాయని ఎద్దేవా చేశారు. కందుకూరు తొక్కిసలాటలో మృతి చెందిన టీడీపీ కార్యకర్తలకు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొంతసేపు నాయకులు మౌనం పాటించారు. టీడీపీ సీనియర్ నాయకులు మాలకొండయ్య, స్టేట్ కార్యదర్శి దేవండ్ల తిరుపతయ్య, ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షైక్ రజ్జబ్ బాషా, పునుగుపాటి రవికుమార్, అట్లూరి రామకృష్ణంరాజు, పసుపులేటి గురు కృష్ణ, వైస్ సర్పంచ్ నరసయ్య, షేక్ హాజీమాలన్, బత్తుల శ్రీను, కోణంగి వెంకటకొండయ్య, కోటగిరి శ్రీను, చావా చంద్ర శేఖర్, ఎరికలయ్య, చెర్లోపల్లి సర్పంచ్ వెంకటస్వామి, గజ్జల కోటిరెడ్డి, బండారు పెద్ద వెంకటేశ్వర్లు, రాయని వెంకటేశ్వర్లు, వెంకటయ్య శ్యామల తిరుపతిరెడ్డి ఎర్రగొండయ్య పాల్గొన్నారు.

నూతన సంవత్సరంలో కనిగిరి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు

ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-కనిగిరి :

నూతన సంవత్సరంలో కనిగిరి మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం జరుగు తుందని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో అధికారులకు కౌన్సిలర్లకు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. శనివారం కనిగిరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో జరిగింది. కౌన్సిల్ హాలులో ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్, కౌన్సిలర్స్, అధికారులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్ర అధికా రులకు, కౌన్సిలర్లకు కేక్ తినిపించారు. ఈ క్రమంలో కమిషనర్ డివిఎస్ నారా యణరావు మున్సిపల్ సిబ్బంది ఎమ్మెల్యే, చైర్మన్‌ను ఘనంగా సన్మా నించారు. కనిగిరి నియోజకవర్గ ప్రజలు నూతన సంవత్సరంలో ఆయు రారోగ్యాలతో సిరిసంపదలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. తొలుత ఎమ్మెల్యే బుర్రకు చైర్మన్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో రంగనాయకులరెడ్డి, మేనేజర్ ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-తాళ్లూరు : బొద్ది కూరపాడు గ్రామం మండల పరిషత్ ప్రాథమిక ఎస్‌సి(విఆర్) పాఠశాలలో శనివారం ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలంరెడ్డి సుబ్బారెడ్డి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యా ర్థులు కలసి 2023 సంవత్సరానికి స్వాగతం పలికారు.

'విశాలాంధ్ర' క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రముఖ జాతీయ దినపత్రిక విశాలాంధ్ర 3023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడు దశాబ్దాలుగా పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పత్రిక విశాలాంధ్ర అని అన్నారు. విలువలతో కూడిన వార్తలను మంచి మంచి వ్యాసాలను అందిస్తూ ప్రజలను చైతన్య పరుస్తుందని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య, ఏవన్ గ్లోబల్ కళాశాల చైర్మన్ డాక్టర్ షంషీర్ అలీబేగ్, మునిసిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాల మురళీకృష్ణ, ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, రాష్ట్ర బీసీ జనసభ ప్రధాన కార్యదర్శి పీఎల్‌పి యాదవ్, యార్డు చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి వీల్ చైర్, మంచాలు పంపిణీ

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరులోని సంజీవినీ అనాధ వృద్ధాశ్రమానికి మేమున్నాం సేవాసమితి అధ్యక్షుడు చల్లా అశోక్‌రెడ్డి శనివారం ఆశ్రమానికి వీల్ చైర్ పంపిణీ చేశారు. ఆశ్రమం నిర్వాహకులకు అందజేశారు. అలానే ఆశ్రమంలో ఉండేవారికి వారి సౌకర్యార్థం రిటైర్డ్ ఉపాధ్యాయులు కొండా తిరుపతిరెడ్డి నాలుగు మంచాలను పంపిణీ చేశారు. దాతలకు అనాధ వృద్ధాశ్రమం నిర్వాకుడు రాజశేఖర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మేమున్నాం సేవాసమితి అధ్యక్షుడు చల్లా అశోక్‌రెడ్డి దాతలు మరి కొంతమంది ముందుకు వచ్చి ఆశ్రమానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బారెడ్డి రమణారెడ్డి, సచివాలయ ఉద్యోగి మేమున్నాం సేవాసమితి సభ్యుడు అద్దంకి వాసు మొదలగువారు పాల్గొన్నారు.

జాలరుల సహకార సంఘం ఎన్నిక

విశాలాంధ్ర-పెద్దదోర్నాల :

మండలంలోని హసనాబాద గ్రామంలో శనివారం 11 గంటలకు జాలర్ల సహకార సంఘం ఎన్నిక నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అథారిటీ ప్రకాశం జిల్లా వారి ఉత్తర్వుల మేరకు నిర్వహించబడిందని, ఎన్నికల అధికారి ఆంజనేయబాబు తెలిపారు. చేతులెత్తి పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే దోర్నాల మండలంలోని చిన్న గుడిపాడు, హసనాబాద గ్రామంలో సుమారు వందమంది జాలర్ల సంఘం సభ్యులు ఉన్నారని తెలిపారు. ఎన్నిక ప్రకాశం జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అయితే ఈ సంఘం వారు ఏకగ్రీవంగా సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ప్రెసిడెంట్‌గా చిత్తలూరి రామయ్య, సెక్రటరీగా జోగి వెంకటనారాయణ (మాజీ మండల పరిషత్ అధ్యక్షులు) వైస్ ప్రెసిడెంట్ నల్లబోతుల అంకయ్య మరియు ఆరు మంది పాలకమండలి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోబడినదని ఆయన తెలిపారు. పాలకమండలి సభ్యులు చిత్తలూరి శాంతయ్య ఈద వెంకటేశ్వర్లు, కోటపాటి ఎర్రయ్య, జోగి పెద్ద వీరయ్య చిత్తలూరి రంగయ్య, శ్రీను అలాగే ఈ కార్యక్రమంలో చిన్నగుడిపాడు హసనబాద గ్రామంలోని జాలరుల సంఘం సభ్యులు, సచివాలయ ఫిషరీస్ అసిస్టెంట్ కే రామరాజు పాల్గొన్నారు.

కందుకూరు ఘటన బాధాకరం

విశాలాంధ్ర-పామూరు : టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కందుకూరు పర్యటనలో మృతి చెందిన టిడిపి నాయకులకు పామూరు మండల టిడిపి నివాళులర్పించింది. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన విలఖరుల సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటిసి బోల్లా మాల్యాద్రి చౌదరిలు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలలో ఆర్భాటాలు చేయకుండా మన శక్తి కొలది అన్నా క్యాంటీన్‌కు సహాయ, సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. సంవత్సరపు చివరి రోజుకు వీడ్కోలు చెబుతూ రాబోయే కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆశిస్తూ ఎన్నో ఆశలను మోసుకొస్తున్న కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, నూతన సంవత్సరం శుభాకాంక్షలు మండల ప్రజలకు తెలియజేశారు. అడుసుమిల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, షేక్ ఖాజరంతుల్లా, డోలా శేషాద్రి, పాలపర్తి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి శ్రీనివాసులు, చెంచయ్య, మాల్యాద్రి, ముబీన మౌలాలి, అర్ అర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

మద్దిశెట్టి రవీంద్ర జన్మదిన వేడుకల్లో తాళ్లూరు నేతలు

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు తాళ్లూరు మండల వైసిపి ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర జన్మదిన వేడుకలు శనివారం దర్శి నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, ఇతర వైసీపీ నేతలు, నాయకులు భారీగా హాజరై జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మండల ఉపాధ్యక్షులు మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, బొద్ది కూరపాడు డీలర్ వైసిపి నాయకులు పులి రమణారెడ్డి తదితరులు రవీంద్ర కు శాలువాలు కప్పి బొకేలతో ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మంచాల వలసారెడ్డి, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మూలంరెడ్డి అంజలి ప్రసాద్‌రెడ్డి, వెలుగువారిపాలెం సర్పంచ్ బ్రహ్మారెడ్డి, వైసిపి నాయకులు హనుమంతరావు, మాజీ డైరెక్టర్ దారం రమణారెడ్డి, దర్శి మున్సిపాలిటీ సభ్యులు వి.సీ. రెడ్డి, దర్శి వైసీపీ నాయకులు జి యల్లమందారెడ్డి, పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యతో ఉన్నత స్థాయికి

ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి

విశాలాంధ్ర-పామూరు : నాణ్యమైన విద్యను అందించినప్పుడే విద్యార్థులు ఉన్న స్థాయికి చేరవచ్చున్న ప్రగాఢ విశ్వాసంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అందులో భాగమే ట్యాబులు పంపిణీ ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వర్గంపల్లి చిలంకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఉచిత ట్యాబులను విద్యార్థులకు ఎంపీపీ గంగసాహేలక్ష్మి హుస్సేన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేటర్ స్థాయికి దీటుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను తీసుకురావడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అవిరుల కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సాంకేతి కతను అంది పుచ్చుకొని అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, వివేక మరియు ఒమేగా విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీపీ

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర కేలండర్‌ను ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ శనివారం ఆవిష్కరించారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి చెందిన కేలండర్‌లను ప్రతినిధి రాఘవరావు ఎంపీపీ చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. జడ్‌పీటీసీ మురికిపూడి సుధాకర్, మాజీ కన్వీనర్ కందుల నారపురెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్.గఫార్, సర్పంచ్ మిందాల నాగయ్య, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెబోయిన మూర్తయ్య, కాశిరెడ్డి తదితరులున్నారు.

పెన్నులు, నోట్ పుస్తకాలతో రావాలి

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఉదయం జరుగు నూతన సంవత్సర వేడుకలకు పెన్నులు, నోట్ పుస్తకాలతో రావాలంటూ ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ ఒక ప్రకటనలో కోరారు. నాయకులు, కార్యకర్తలు, అధికారులు పూల మాలలు, బొకేలు, శాలువలతో కాకుండా నోట్ పుస్తకాలు, పెన్నులు వంటి పేద విద్యార్థులకు ఉపయోగపడు వాటితో రావాలన్నారు. వాటిని విద్యార్థులకు అందించి పులువురికి ఆదర్శంగా నిలవాలంటూ ఎంపీపీ పిలుపునిచ్చారు.

12 నుంచి కేవీఆర్ ఫిజిక్స్ వర్క్ షాప్

స్టార్‌లైట్ కేవిఆర్

విశాలాంధ్ర-ఒంగోలు : ఫిజిక్స్ బోధన రంగంలో 24 సంవత్సరాల అనుభవం కలిగిన కె.వి.ఆర్ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుండి 16 వరకు విద్యార్థులలో ఫిజిక్స్ భయాన్ని తొలగించే విధంగా వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు కే.వి.ఆర్ స్టార్ లైట్ మెడికల్ అకాడమీ అధినేత కె.వి.ఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు, ఐఐటి విద్యార్థులు,నీట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఈ వర్క్ షాప్ ఎంతో ఉపకరిస్తుంది అన్నారు. ఈపాటికి తమ అకాడమీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది విద్యార్థులు ఉచిత మెడికల్ సీట్లను కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ వర్క్ షాప్ లో ఫిజిక్స్ ఈజీగా నేర్చుకోవడంతోపాటుగా, షార్ట్ కట్స్ ద్వారా ఫిజిక్స్ మరింత సులభతరం చేయనున్నట్లు తెలిపారు.ఉత్సాహంగా ఉన్న విద్యార్థులు తమ పేరును నమోదు చేయించుకునేందుకు సెల్ నెంబర్ లు 8899 1199 88, 9492119926లను సంప్రదించాలన్నారు.

మెరుగైన, సౌకర్యవంతమైన సేవలు ఎస్‌బీఐ లక్ష్యం

విశాలాంధ్ర-ఒంగోలు : ఖాతాదారులకు మెరుగైన, సౌకర్యవంతమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని భారతీయ స్టేట్ బ్యాంక్ ఒంగోలు రీజనల్ మేనేజర్ ఎస్.సుబ్రహ్మణ్యం అన్నారు. ఒంగోలులోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీఎం మిషన్ ను శనివారం సాయంత్రం ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి.సుధాకర్ ప్రారంభించారు. ఎస్బీఐ ఆర్.ఎం. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, బస్టాండ్‌లో ఏటీఎం ఏర్పాటుతో ప్రయాణీకులు తమకు అవసరమైన సమయాలలో వెంటనే నగదు తీసుకోవడానికి వీలు కలుగుతుందన్నారు. ఖాతాదారుల ప్రయోజనాలే లక్ష్యంగా తాము తమ సేవలను విస్తరిస్తున్నామని ఆయన తెలిపారు. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సుధాకర్ మాట్లాడుతూ, బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ ఏటీఎం ప్రయాణీకులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఏటీ ఎం ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఎస్బీఐ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెచ్‌ఆర్ మేనేజర్ శ్రీచంద్ర, బ్యాంక్ చీఫ్ మేనేజర్ పీవీఎన్ ప్రసాద్, బ్యాంక్ అధికారులు వి.శ్రీనివాసరావు,కె.జానకిరామయ్య, ఆర్ఏసీపీసీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి.టి.వెంకట్రావు, ఆర్బీఓ స్టాఫ్ ఎన్.లక్ష్మీనారాయణ, ఆర్టీసీ డిపో మేనేజర్ డి.శ్రీనివాసులు, ఆర్టీసీ మార్కాపురం, గిద్దలూరు,పొదిలి డిపో మేనేజర్లు శ్రీధర్ నరసింహులు, చంద్రశేఖర్, జె.సుందరరావు, బ్యాంక్ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు

న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు తప్పనిసరి

ఎస్సై ఏ సుబ్బరాజు

విశాలాంధ్ర-కొమరోలు : ముందుగా మండల ప్రజలందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి పండుగ, శుభాకాంక్షలను కొమరోలు ఎస్సై ఏ.సుబ్బరాజు తెలియజేసారు. ఫిర్యాదుల పోలీస్ శాఖ ఆంక్షలను పాటిస్తూ నిబంధనల మేరకే న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని ఎస్సై ఏ సుబ్బరాజు తెలియజేశారు. మండలంలో నేటి నుండి డిసెంబర్ 31 వరకు రాత్రి సమయంలో మద్యం సేవించి వాహనాలు నడిపినా, బైకులకు సైలెన్సర్లు తీసివేసి పెద్ద పెద్ద శబ్దాలతో అలజడులు సృష్టించినా, డిసెంబర్ 31 రాత్రి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడినా, కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగు తుందని కొమరోలుమండల ఎస్సై ఏ.సుబ్బరాజు తెలియజేశారు. బైక్ పై ముగ్గురు వ్యక్తులు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ ఈ సందర్భంగా ఓ ప్రకటనలో తెలియజేశారు.

న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన నేతలు

మాజీమంత్రి శిద్దా రాఘవరావు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : మాజీమంత్రి, వైస్సార్ కాంగ్రెస్ నాయకులు శిద్దా రాఘవరావు నూతన సంవత్సరం 2023ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా వాసులకు రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం ప్రజలందరికీ శాంతి, శ్రేయస్సు, ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖ సంతోషాలను కలిగించాలని. రానున్న కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్తు వుండాలని ఆకాంక్షిస్తున్నట్లు శిద్దా రాఘవరావు పేర్కొన్నారు. రాష్ట్రం అంతటా సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు, అష్టైశ్వర్యాలతో అనుకున్న పనులు నెరవేరాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నట్లు శిద్దా రాఘవరావు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే కదిరి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : గత సంవత్సరంలో సూచించిన విషాదాలు, అసంఘటిత కార్యక్రమాలకు స్వస్తి పలికి సమాజంలో నూతన ఒరవడిని సృష్టించుకొని కొంగొత్త కాంతులతో నూతన సంవత్సర వేడుకలు దిగ్విజయంగా ప్రతి ఇంటా జరుపుకోవాలని ప్రత్యేకంగా మహిళలు తమ ఇండ్ల వాకిల్లలో ముత్యాల ముగ్గులతో ఆనందంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలని ఆకాంక్షిస్తూ కనిగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అన్నింటా శుభాలు కలగాలని కోరుకుంటూ కనిగిరి మాజీ ఎమ్మెల్యే కావలి నియోజకవర్గం పరిశీలకులు కదిరి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పింఛను దారులకు పెంచిన మొత్తాన్ని కూడా జనవరి 1నే శుభాకాంక్షలతో పంపిణీ చేయడం ఎంతో ఆనందకరమైన విషయమని అన్నారు.

కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాసులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ ఒకటో వార్డ్ కౌన్సిలర్ రామన బోయిన ప్రశాంతి శ్రీనివాసులు శనివారం కనిగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాది ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ సారధ్యంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్నారన్నారు. 2023లో కనిగిరి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

వైసీపీ నాయకులు దంతులూరి కరుణాకర్

విశాలాంధ్ర-కనిగిరి : నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాల్లో అంతులేని ఆనందం తీసుకుని రావాలని, రైతులు, నిరుపేదలు, సామాన్యులు కార్మికులు సమాజంలో ప్రతి ఒక్కరూ ఈ సంవత్సరం అంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని కనిగిరి వైసీపీ నాయకులు దంతులూరి కరుణాకర్ ఆకాంక్షించారు. శనివారం కనిగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మరియు హనుమంతునిపాడు మండల ప్రజలకు హెచ్ఎంపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ శనివారం ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కనిగిరి నియోజకవర్గ ప్రజలు మరియు మండల ప్రజలు ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో సుఖంగా, సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. అలానే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో కనిగిరి నియోజక వర్గంలో మరియు మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు జరుగుతున్నాయని, అలానే ప్రజా సంక్షేమమే పరమావధిగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని జడ్పీటీసీ దద్దాల నారాయణ అన్నారు.

ఎంపీపీ గాయం సావిత్రి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మరియు హనుమంతునిపాడు మండల ప్రజలకు హెచ్ఎంపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి శనివారం ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ సావిత్రి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కనిగిరి నియోజకవర్గ ప్రజలు మరియు మండల ప్రజలు ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో సుఖంగా, సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. అలానే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో కనిగిరి నియోజక వర్గంలో ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో, మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు జరుగుతున్నాయని, అలానే ప్రజా సంక్షేమమే పరమావధిగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు.

ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మరియు హనుమంతునిపాడు మండల ప్రజలకు హెచ్ఎంపాడు మండల ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి శనివారం ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కనిగిరి నియోజకవర్గ ప్రజలు మరియు మండల ప్రజలు ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో సుఖంగా, సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. అలానే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో కనిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో మరియు మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు జరుగుతున్నాయని, అలానే ప్రజా సంక్షేమమే పరమావధిగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీటీసీ సుబ్బారెడ్డి అన్నారు.

టీడీపీ నేత సానికొమ్ము తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మరియు హనుమంతునిపాడు మండల ప్రజలకు హెచ్ఎంపాడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి శనివారం ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కనిగిరి నియోజకవర్గ ప్రజలు మరియు మండల ప్రజలు ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో సుఖంగా, సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇంచార్జ్ కస్తాల బాలాజీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మరియు హనుమంతునిపాడు మండల ప్రజలకు తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇంచార్జ్ కస్తాల బాలాజీ, మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ శనివారం ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ, బేబీ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కనిగిరి నియోజకవర్గ ప్రజలు, మండల ప్రజలు ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో సుఖంగా, సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. అలానే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో కనిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో, మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు జరుగుతున్నాయన్నారు.

వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని ప్రజలకు వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి తెలిపారు. తాను మాట్లాడుతూ 2022 పోయి 2023 సంవత్సరానికి అడుగుపెడుతున్నందున ప్రతి ఒక్కరికి మంచి జరగాలని అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుసేన్‌రెడ్డి

విశాలాంధ్ర-పామూరు : 2022 సంవత్సరానికి వీడ్కోలు చెప్పుతూ, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, కొత్త సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు సకాలంలో కలిగి అన్ని వర్గాల ప్రజలు కు సుఖ సంతోషాలు కలగాలని దేవుని ప్రార్థిస్తూ మండల ప్రజలకు ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుసేన్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

మాజీ జెడ్పీటీసీలు బొల్లా మాల్యాద్రి చౌదరి, బొల్లా మహాలక్ష్మి

విశాలాంధ్ర-పామూరు : 2022 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ ఎన్నో ఆశలను మోసుకొస్తున్న కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మధురమైన క్షణాలను అందించాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో కళకళలాడాలని ప్రజలందరూ ఎప్పుడూ నవ్వుతూ ఉండాలని, కొత్త సంవత్సరంలో ఎన్నో ఆనందాలను, సంతోషాలను, ఎన్నో విజయాలను, మీకు మీ కుటుంబ సభ్యులకు ఇవ్వాలని ఆ భగవంతున్ని మనస్పూర్తిగా ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలును మాజీ జెడ్పిటీసిలు బొల్లా మాల్యాద్రి చౌదరి, బొల్లా మహాలక్ష్మిలు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

సింగిల్ విండో చైర్మన్ పువ్వాడ వెంకట సుజాత రాంబాబు

విశాలాంధ్ర-పామూరు : 2022 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కొత్త సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆశిస్తూ, పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో ప్రతి కుటుంబం ఆనంద ఉత్సవాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలను సింగిల్ విండో చైర్మన్ పువాడి వెంకట సుజాత రాంబాబులు మండల ప్రజలకు తెలియజేశారు.

వైసీపీ నాయకుడు యాదాల వెంకట సాయి కిరణ్

విశాలాంధ్ర-పామూరు : 2022 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, కొత్త సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలను వైసీపీ యువజన మండల అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్, యాదాల జ్యూయలర్స్ అధినేత యాదాల వెంకట సాయి కిరణ్ ప్రజలకు తెలియజేశారు.

ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి నియోజకవర్గ ప్రజానీ కానికి సోదర సోదరీమణులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు వారి కుటుంబ సభ్యులకు కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ 2023లో నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం అనందంగా ఆహ్లాదంగా ఉండాలని ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు ఉండాలన్నారు.

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర-అద్దంకి : నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా నియోజకవర్గ ప్రజలకు సూచించారు. రవికుమార్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే 2022 సంవత్సరం అన్ని వర్గాల ప్రజల్ని చాలా ఇబ్బందులకు గురిచేసిందని ముఖ్యంగా ఇటీవల కురుసిన అధిక వర్షాలతో మొక్కజొన్న, శనగ, ప్రత్తి, మిర్చి,వరి పంటలు దెబ్బతిని రైతాంగం పెద్ద ఎత్తున నష్టపోవడం జరిగిందన్నారు. 2023 కొత్త సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో,మంచి పంటలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

సర్పంచి ముత్యాల భారతి నారాయణరెడ్డి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : గత సంవత్సరంలో సూచించిన విషాదాలు, అసంఘటిత కార్యక్రమాలకు స్వస్తి పలికి సమాజంలో నూతన ఒరవడిని సృష్టించుకొని కొంగొత్త కాంతులతో నూతన సంవత్సర వేడుకలు దిగ్విజయంగా ప్రతి ఇంటా జరుపుకోవాలని ప్రత్యేకంగా మహిళలు తమ ఇండ్ల వాకిల్లలో ముత్యాల ముగ్గులతో ఆనందంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలని ఆకాంక్షిస్తూ సీఎస్‌పురం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అన్నింటా శుభాలు కలగాలని కోరుకుంటూ అయ్యలూరి వారిపల్లి సర్పంచి ఒక ప్రకటనలో తెలిపారు.

సీఎస్‌పురం వైస్ ఎంపీపీ భూమిరెడ్డి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : గత సంవత్సరంలో సూచించిన విషాదాలు, అసంఘటిత కార్యక్రమాలకు స్వస్తి పలికి సమాజంలో నూతన ఒరవడిని సృష్టించుకొని కొంగొత్త కాంతులతో నూతన సంవత్సర వేడుకలు దిగ్విజయంగా ప్రతి ఇంటా జరుపుకోవాలని ప్రత్యేకంగా మహిళలు తమ ఇండ్ల వాకిల్లలో ముత్యాల ముగ్గులతో ఆనందంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలని ఆకాంక్షిస్తూ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అన్నింటా శుభాలు కలగాలని కోరుకుంటూ సీఎస్‌పురం వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌బాషా

విశాలాంధ్ర-సీఎస్‌పురం : గత సంవత్సరంలో సూచించిన విషాదాలు, అసంఘటిత కార్యక్రమాలకు స్వస్తి పలికి సమాజంలో నూతన ఒరవడిని సృష్టించుకొని కొంగొత్త కాంతులతో నూతన సంవత్సర వేడుకలు దిగ్విజయంగా ప్రతి ఇంటా జరుపుకోవాలని ప్రత్యేకంగా మహిళలు తమ ఇండ్ల వాకిల్లలో ముత్యాల ముగ్గులతో ఆనందంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలని ఆకాంక్షిస్తూ కనిగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అన్నింటా శుభాలు కలగాలని కోరుకుంటూ మండల ప్రజలకు ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌బాషా ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పింఛను దారులకు పెంచిన మొత్తాన్ని కూడా జనవరి 1నే శుభాకాంక్షలతో పంపిణీ చేయడం ఎంతో ఆనందకరమైన విషయమని అన్నారు.

ఎమ్మెల్యే అన్నాకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కంభం : గిద్దలూరు నియోజకవర్గ శాసన సభ్యులు ఎమ్మెల్యే అన్నా రాంబాబుకి శాలువతో, పూల మాల లతో సత్కరించి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబెర్ సయ్యద్ సలీమ్, ఎంపీటీసి ఆనంద్, ఎంపీటీసి ఇమ్మడి నాగరాజు, వైసీపీ నాయకులు మున్నా(డిష్) చలువాది రమణ, కొత్తపల్లి శ్రీను, బాజిద్ జి క్రిష్ణ పాల్గొన్నారు.

ఉద్యోగాల సృష్టికర్త జగన్మోహన్‌రెడ్డి

ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-పామూరు : అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న ఆశయంతో వార్డు, సచివాలయ వ్యవస్థను సృష్టించి లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించిన ఘనత దేశములో ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని, కనిగిరి శాసనసభ్యులు టీటీడీ పాలక మండలి బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. శనివారం స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో వాలంటీర్స్, సచివాలయ కన్వీనర్‌ల సమన్వయ కమిటీ సమావేశం వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకి తెలియ జెప్పాల్సిన బాధ్యతలు మీపై ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి సచివాలయం నుంచి ముగ్గురు కన్వీనర్లను ఎంపిక చేసి వాలంటీర్ వ్యవస్థకు అనుసంధానం చేయడం జరుగుచున్నదన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు సచివాలయ వ్యవస్థ ఆదర్శనీయంగా ఉందన్నారు. అటువంటి వ్యవస్థలో పనిచేస్తున్న మీరు పారదర్శకముగా సంక్షేమ పథకాలను అందించి ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. ప్రతి ఇంటి వివరాలు అందరికంటే మీకు బాగా తెలుసు అని అర్హులైయుండి సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి దరఖాస్తులు చేయించాలన్నారు. మధ్యవర్తులు, అవినీతికి తావు లేకుండా నేరుగా ప్రజలకు చెందుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న ప్రసాద్‌రెడ్డికి ఓట్లు వేసి వేయించి గెలిపించాలని వైసీపీ నాయకులకు ప్రసాద్ రెడ్డి ని పరిచయం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైసిపి యువజన మండల అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, సింగిల్ విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, వైస్ ఎంపీపీలు షేక్ రషీద్, గంధం యేసు రత్నం, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, మేడబలిమి గురవయ్య, ఎంపీటీసీలు ఎంపిక చేసిన సచివాలయ కన్వీనర్లు వాలంటీర్స్ పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్లు పార్టీ మూల స్తంభాలు

కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-వెలిగండ్ల : పార్టీ అభివృద్ధి సచివాలయ కన్వీనర్లపై ఆధారపడి ఉంటుందని కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద కన్వీనర్లు వాలంటీర్లతో పార్టీ అభివృద్ధిపై ఎంపిపి రామన్న మహాలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కన్వీనర్ల పై ఆధారపడి ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న సమక్షంలో ఆయన ఆదేశాల ప్రకారం అన్ని గ్రామాలలో సచివాలయ కన్వీనర్లను నియమించాలని ఆదేశించినందున ప్రతి సచివాలయంలో కన్వీనర్లను ఏర్పాటు చేయడం జరిగిందని లోటుపాట్లు ఉంటే సరి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు డాక్టర్ ఎర్రబోయిన భారతి, తాతపూడి మేరీ పుష్ప, మాజీ జెడ్పిటిసి రామణ తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, మెడికల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, రాష్ట్ర కటిక కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ కుమారి, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పోల్ల సుబ్రమణ్యం, దాదా సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, బిసి సెల్ అధ్యక్షులు యేలిక రమణయ్య, యువత అధ్యక్షులు నాని, కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తలను వేధింపులకు గురిచేసింది నిజం కాదా?

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

విశాలాంధ్ర-అద్దంకి : వైసీపీని నమ్ముకొని పార్టీ గెలుపుకోసం పనిచేసిన వైసీపీ నాయకులను, కార్యకర్తలను వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అతని తండ్రి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్యలు అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురిచేస్తున్నారని నియోజకవర్గ వైసీపీ పరిరక్షణ సమితి నాయకులు ఆరోపణ చేశారు. శనివారం వైసీపీ పరిరక్షణ సమితి నాయకులు కోట శ్రీనివాసకుమార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వైసీపీ నియోజకవర్గ పరిరక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ శుక్రవారం జె.పంగులూరులో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు వరప్రసాద్‌రెడ్డి సమక్షంలో గరటయ్య తాము వైసీపీ కార్యకర్తలను వేధింపులకు గురిచేస్తున్నామనడం నిజం కాదని వేధింపులకు గురైనవారు చర్చకు వస్తే సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. గరటయ్య సవాల్‌ను తాము స్వీకరిస్తున్నామని చర్చకు రావాలని గరటయ్యకు వైసీపీ అసమ్మతి నేతలు సూచించారు. 2019లో జగన్ ప్రభంజ నంలో గెలవలేని గరటయ్య 2024లో నైనా అందరినీ కలుపుకొని ఎన్నికలకు వెళ్ళాలని అసమ్మతి నేతలు గరటయ్యకు సూచించారు. కార్యక్రమంలో వైసీపీ పరిరక్షణ సమితి నాయకులు కోట శ్రీనివాసకుమార్, జాగర్లమూడి యల్లమందరావు, జువ్వి రాము, రాఘవరెడ్డి, షరీఫ్, కొరిశపాడు జడ్‌పిటీసీ తాళ్ళూరి వెంకటరమణ, ఎంపీటీసీ అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

కాంపిటేటివ్ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-చీరాల : నిరుపేద వెనుకబడిన తరగతుల విద్యార్థులకు 'వెసో'సంస్థ ద్వారా చీరాల పరిసర నియోజకవర్గాల్లో ఉచితంగా విద్య,ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బీసీ కమిషన్ సభ్యుడు అవ్వారు మునలయ్య చేస్తున్న కృషి అభినందనీయమని చీరాల డిఎస్పి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం సాయంత్రం పోలీసు పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న పేద విద్యార్థులకు కాంపిటిటివ్ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీకాంత్ మాట్లాడుతూ మునలయ్య ఇచ్చిన చేయూత కారణంగా ఇప్పటివరకు దాదాపు మూడువేల మంది విద్యార్థులు ఉన్నత చదువులు,ఉద్యోగాలు పొందారని అన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోలీసులదేనని, అటువంటి పోలీస్ పోటీ పరీక్షలకు హాజరుకానున్న అభ్యర్థులు 'వెసో' ఇస్తున్న ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకొని ప్రణాళికాబద్ధంగా ముందుగా సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యులు అవ్వారు మునలయ్య, ఎస్ఎస్ సి అకాడమీ అధినేత ఎర్రాకుల శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ అవ్వారు ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ముందస్తు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డికి కొనకనమిట్ల మండల వైసీపీ నాయకులు శనివారం రాత్రి ముందస్తుగా మార్కాపురంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు ఉంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి సభ్యులు అక్కి దాసరిఏడుకొండలు గొట్లగట్టు ఉపసర్పంచి గాడి కోటిరెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఉప్పుటూరి పెద్ద వెంకటయ్య నాగం నాగప్రసాద్ నాగం వెంకటేశ్వర్లు అలుగుల ఏడుకొండలు పోలసాని నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

వై.జంక్షన్ దగ్గర రెండు లారీలు ఢీ

విశాలాంధ్ర-కంభం : కంభం వై జంక్షన్‌లో రెండు లారీలు ఢీ కొన్నాయి. ఆగి వున్న లారీని వేరొక లారీ వెనకనుంచి ఢీ కొనగా వైజంక్షన్ ల్ వున్న ప్రజలు భయభ్రాంతులకు గురి అయ్యారు. రెండు లారీల్లో డ్రైవర్లు క్లినర్లు సురక్షితంగా బయట పడగా ఎటువంటి ప్రాణహాని జరగలేదు. ఇప్పటికైన అధికారులు సస్పదించి వై జంక్షన్ వద్ద స్పీడ్ బ్రేకులు ఏర్పాటు చెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.

నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-సింగరాయకొండ : మలినేని గ్రూప్ అఫ్ కాలేజీలో పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతము పలుకుతూ ముఖ్య అతిధిగా విచ్చేసిన సింగరాయకొండ సబ్ ఇన్స్పెక్టర్ ఫిరోజా ఫాతిమా కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ప్రకాశం జిల్లాలో మొట్ట మొదటగా స్థాపించబడినందుకు ఆనందం వ్యక్తం చేశారు. అందులో నేను పాలు పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. విద్యార్థినులకు చదువుతో పాటు మంచి నడవడిక అవలంబించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆర్ జయలక్ష్మి, ప్రిన్సిపాల్స్ ఏజికె మూర్తి, ఆర్ శ్రీనివాసులు, ఏఓ పివెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌లను స్థానిక ఎంఈఓ కార్యాలయం ఆవరణలో శనివారం మండల విద్యాశాఖధికారి జింకా వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ మండల విద్యా శాఖధికారి చక్కా మాధవకృష్ణారావు, ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు బి బాలీశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగమల్లి వరప్రసాద్, ఏపీటీఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

పింఛన్ల తొలగింపు అమానుషం

వీరభద్రాచారి డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : కొనసాగుతున్న సామాజిక పింఛన్ల తొలగింపు చర్య అమానుషమని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి జి వీరభద్రాచారి పేర్కొన్నారు. శనివారం సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అనవసర ఆంక్షలతో అర్హులుగా ఉన్న అనేక

మంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు గత నెలలుగా పింఛన్లను నిలిపివేసి వారి కనీస పోషణను దెబ్బతీశారన్నారు. అధికారుల నిర్లక్ష్యం, సాంకేతిక లోపాలు వారికి శా పాలుగా మారాయని అన్నారు. కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందనీ, పొలం లేకపోయినా ఉన్నట్టు చూపిస్తుందని, కారు ఉన్నదని సాకుతో పెన్షన్లు నిలిపివేయడం తగదని అన్నారు. అప్పు చేసి జీవన భృతి కోసం కొనుక్కున్న కొడుకుల కారు చూపుతూ వృద్ధులకు పెన్షన్ ఆపి సరిచేసుకోమని కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్న అధికారుల అధికారుల తీరు దుర్మార్గమన్నారు. ప్రభుత్వ పథకాలు కుఅర్హులుగా ఎంపిక సమయంలో జరిగిన సమగ్ర విచారణతో మంజూరు చేసి ఇప్పుడు అర్హత కోల్పోయారని నిర్ధారించి పింఛన్లు నిలుపుదల అన్యాయమన్నారు. తక్షణమే పునరుద్ధరించి వారికి పెన్షన్లు కొనసాగించాలన్నారు. అవసరమైతే దీనిపై న్యాయ పరమైన చర్యలు పరిశీలిస్తామన్నారు.

ఇన్నోవా హైక్రాస్ ధరలను ప్రకటించిన టయోటా కిర్లోస్కర్ మోటర్

గుంటూరు: అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తోన్న తమ నూతన ఇన్నోవా హైక్రాస్ ధరలను టయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకెఎం) వెల్లడించింది. టయోటా విడుదల చేసిన ఈ నూతన వాహనం 18,30,000 రూపాయల నుంచి 28,97,000 రూపాయలు (ఎక్స్‌షోరూమ్)లో లభిస్తుంది. టయోటా ఈ సరి కొత్త కారును నవంబర్ 2022న విడుదల చేయడంతో పాటుగా బుకింగ్స్ కూడా ప్రారంభించింది.

డిజిటల్ విద్యని అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

మునిసిపల్ చైర్మన్ జంజనం

విశాలాంధ్ర-చీరాల : ఆంధ్రప్రదేశ్ లోని పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ట్యాబ్‌ని కానుక అందించారని చీరాల పురపాలక సంఘం చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. ఎనిమిదవ తరగతి విద్యార్థులకు,టీచర్లకు బైజూస్ కంటెంట్తో కూడిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఉదయం పేరాల హైస్కూల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో విద్యార్థులకు ఈ ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నారని,ప్రపంచంతో పోటీ పడేలా ఇప్పటి నుంచే విద్యార్థులకు శిక్షణ ఇచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న 4,59,564 మంది విద్యార్థులు,59,176 మంది ఉపాధ్యాయులకు రూ. 778 కోట్ల బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్‌తో రూ.686 కోట్ల విలువైన 5,18,740 శామ్‌సంగ్ ట్యాబ్‌లు ఉచితంగా అందించే సమర్థత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంకే ఉందన్నారు. పేద విద్యార్థులను గ్లోబల్ సిటిజన్‌లుగా తీర్చిదిద్దేలా, డిజిటల్ విధానంలో పాఠ్యాంశాలు మరింత సులభంగా అర్థమయ్యేలా ప్రభుత్వ,ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులకు ఇకపై ప్రతి ఏటా బైజూస్ కంటెంట్‌తో కూడిన ఉచిత ట్యాబ్‌ల పంపిణీ చేయనున్నారని,రూ16,500 కు పైగా మార్కెట్ విలువ గల ట్యాబ్, దాదాపు రూ.15,500 విలువ గల కంటెంట్‌తో కలిపి

ప్రతి 8 వ తరగతి విద్యార్థికి అందిస్తారు.ఆఫ్‌లైన్‌లో కూడా పనిచేసే విధంగా వీటిని రూపొందించారని అన్నారు. 4 నుండి 10వ తరగతి చదువుతున్న 32 లక్షల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ15,500 విలువైన రూ 4,960 కోట్ల బైజూస్ కంటెంట్ ఉచితంగా అందించగా ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2025 విద్యా సంవత్స రంలో సీబీఎస్ఈ విధానంలో ఇంగ్లీష్ మీడియంలో 10వ తరగతి పరీక్ష రాసేలా పిల్లలను సన్నద్ధం చేస్తోందన్నారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు ఈ బైజూస్ కంటెంట్ ట్యాబ్‌లు పంపీణీ అత్యంత వైభవంగా నిర్వహించా రన్నారు. బైజూస్ కంటెంట్‌తో అందిస్తున్న ట్యాబ్ ప్రత్యేకతలు ఎన్నో ఉన్నాయి అని అన్నారు. ఇంటర్నెట్ సౌకర్యం లేని విద్యార్థులకు ఆఫ్ లైన్‌లో కూడా ఎక్కడైనా, ఎప్పుడైనా 24/7 పాఠాలు అందుబాటులో ఉండేలా, 8,9 తరగతుల కంటెంట్ మెమరీ కార్డు ద్వారా ట్యాబ్‌లలో ప్రీలోడ్ చేశారన్నారు. బైజూస్ ప్రీమియం యాప్ ద్వారా విద్యార్థులకు మాథ్స్, బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, హిస్టరీ, జియాలజీ, సివిక్స్ సబ్జెక్ట్‌లలో అభ్యసన సులువుగా ఉండేలా ఇంగ్లీష్, తెలుగు భాషల్లో ఉచిత ఈ కంటెంట్. ప్రతి చాప్టర్‌ను కాన్సెప్ట్‌లుగా విభజించి 67 చాప్టర్లు, 472 కాన్సెప్ట్‌లపై 300 వీడియోలు, 168 సాల్వ్‌డ్ క్వశ్చన్ బ్యాంక్‌లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పిల్లలకు సులభంగా పాఠాలు అర్థమయ్యేలా టెక్ట్స్ రూపంలో మాత్రమే కాకుండా మంచి చిత్రాలు, వీడియో, ఆడియో, త్రీ డైమెన్షన్ (త్రీడీ) ఫార్ములాలో యానిమేషన్లతో కంటెంట్ రూపొందించారన్నారు. పిల్లలు తమ స్థాయిని స్వయంగా అంచనా వేసుకునేలా అసెస్‌మెంట్ విధానం, ప్రతి చాప్టర్ తర్వాత 40%--%50 ప్రశ్నలు, వివిధ గ్రేడ్లలో మాక్ టెస్టులు అందుబాటులో ఉన్నాయన్నారు ట్యాబ్‌లలో అవాంఛనీయ సైట్లు, యాప్స్‌ను నిరోధించే ప్రత్యేక సాఫ్ట్ వేర్ ఇన్ స్టాల్ చేశారన్నారు. 3 ఏళ్ల పాటు వారంటీ, ఏదైనా సమస్య తలెత్తితే సమీపంలోని సచివాలయాల్లో ఇస్తే వారంలో వారు రిపేర్ చేసైనా లేదా మార్చి వేరేదైనా ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్, పాఠశాల ఉపాధ్యాయులు వెలుగొండారెడ్డి మంత్రి కృష్ణమోహన్, వై గాంధీ, శివ వారప్రసాద్ పవని భానుచంద్ర, రమణారావు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రథమ స్థానంలో దేశవ్యాప్తంగా ఆంధ్ర ప్రగతిగ్రామీణ బ్యాంక్ సేవలు

బ్యాంక్ మేనేజర్ పీవీ రామకృష్ణ

విశాలాంధ్ర-తర్లుపాడు : ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులు దేశవ్యాప్తంగా వినియోగదారులకు సేవలు అందించడంలో ప్రథమ స్థానంలో నిలిచాయని ఏపీజివి బ్యాంక్ మేనేజర్ పివి రామకృష్ణ తెలిపారు. మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ కార్యాలయ ఆవరణలోమేనేజర్ పివి రామకృష్ణ ఆధ్వర్యంలో బ్యాంక్ ఖాతాదారులతో సమావేశం ఏర్పాటు చేసి ఆరవ వార్షికోత్సవం కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వ్యాపారవేత్తలు వావిచెర్ల మోహన్‌రావు, రియల్ ఎస్టేట్ బిల్డర్ మండల శివప్రసాద్, మరియు ఉత్తమ ఖాతాదారులు మిట్టపల్లి సుప్రజాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులు అనంతపురం, కడప, ప్రకాశం, కర్నూల్, నెల్లూరు జిల్లాలలో 552 శాఖలతో 40 వేల కోట్ల రూపాయలతో వ్యాపార లావాదేవీలతో నికర లాభాలను ఆర్జిస్తూ మన దేశంలోనే ప్రథమ స్థానంలో ఆంధ్ర ప్రగతిగ్రామీణబ్యాంక్ నిలిచిందన్నారు. కేవలం బ్యాంక్ వ్యాపార అభివృద్ధేకాకుండా సామాజిక బాధ్యతలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవనజ్యోతి, జీవన సురక్ష, అటల్ పెన్షన్ యోజన పథకాలతో పాటు మరియు జీవిత బీమా పథకాలు అయినా ఆరోగ్య భీమా పథకాలు కూడా ఇందులో ఉన్నాయన్నారు. ప్రగతి సిరి లాంటి డిపాజిట్లకు రోజులను బట్టి 7.80 శాతం వడ్డీ అధికంగా ఈ బ్యాంకు లోనే లభిస్తుందన్నారు. తర్లుపాడులో బ్యాంకును ప్రారంభించి కేవలం ఆరు సంవత్సరాలలో 41 కోట్ల రూపాయలతో లావాదేవీలు నడుస్తున్నాయన్నారు. ఇంకా ఖాతాదారులు డిపాజిట్లు చేసి బ్యాంక్ అభివృద్ధికి దోహదపడాలని ఆయన కోరారు. అనంతరం ముఖ్య అతిధులైన వావి చర్ల మోహన్ రావు, శివ ప్రసాద్, ఎం సుప్రజాలు సంయుక్తంగా మాట్లాడుతూ బ్యాంకు పనిచేస్తున్న చిన్న

ఉద్యోగి నుండి పై స్థాయి ఉద్యోగి వరకు బ్యాంక్ కువచ్చిన ఖాతాదారులతో మంచిగా స్నేహభావంతో మెలుగుతు సేవలందిస్తున్నారన్నారు. ఈ బ్యాంకులో గృహ రుణాలు, వాహన కొనుగోలు రుణాలు, విద్యాపరమైన రుణాలు తక్కువ వడ్డీకే రైతులకివ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఏపీజీ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ హెప్సిబా మాట్లాడుతూ కరోనాకాలంలో ఖాతాదారులు బ్యాంకుకు రాకుండా డిజిటల్ సేవలను, మొబైల్బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా సేవలు పొందారన్నారు. ఇంకా రాధా రైతుల గురించి, లాకర్ సిస్టం గురించి, బ్యాంకులో ఎంత విత్ డ్రా చేసుకోవాలి అనే విషయాల గురించి వివరించడం జరిగింది. అనంతరం బ్యాంకు వార్షికోత్సవం సందర్భంగాకేక్ కట్ చేశారు.

'వెలిగొండ ప్రాజెక్టు' రెవెన్యూ అవార్డు జాబితాను సిద్ధం చేయాలి

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించిన ఫైనల్ రెవెన్యూ అవార్డు జాబితాను సంక్రాంతి నాటికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ అంశాలపై శనివారం సంబంధిత అధికారులతో కలెక్టరేట్లోని స్పందన హాలులో ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించిన విచారణ, క్లెయిముల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పెండింగ్ కేసులు ఉన్న గ్రామాలలో సచివాలయాలలో నోటీసులు, మైకులలో ప్రచారం, ఉప్పు చాటింపు వేసి గ్రామ సభలు నిర్వహించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. తహశీల్దారు, డిప్యూటీ తహశీల్దారులకు వీటికి సంబంధించిన బాధ్యతలు అప్పగించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చెప్పారు. బెంగళూరు-కడప-విజయవాడ ఎక్స్ ప్రెస్ వే నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు. భూసేకరణ క్లెయిములు, అవార్డుల జాబితాను వారం రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. నిర్వాసితులకు పరిహారం నిర్ణయించడానికి ఆయా స్థలాలలో ఉన్న నిర్మాణాల విలువ మదింపు విషయంలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. 167(బి). 565 జాతీయ రహదారులు, గుంటూరు - గుంతకల్లు రైల్వే లైను కోసం భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం ప్రక్రియలో వేగం పెంచాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, డి.ఆర్.ఓ. బి.చిన ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సరళా వందనం, గ్లోరియా, ఉమాదేవి, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, కనిగిరి ఆర్.డి.ఓ. సందీప్ కుమార్, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, ఆయా మండలాల తహశీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు అండగా ఉంటాం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : మాజీ సైనికుల అవసరాలు తీర్చేలా అన్ని విధాల వారికి అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ప్రకాశం జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు శనివారం స్పందన హాలులో కలెక్టర్ను కలిశారు. ఈ సంఘం ఆధ్వర్యంలో ప్రచురించిన క్యాలెండర్ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి అవసరమైన సహకారం అందిస్తామని, జిల్లాలోని మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని ఈ సందర్భంగా వారికి కలెక్టర్ భరోసా ఇచ్చారు. కలెక్టర్ను కలిసిన వారిలో యునైటెడ్ డిఫెన్స్ వెటరన్స్ సంఘం రాష్ట్ర చైర్మన్ నెప్పల్లి నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ పాశం వెంకట రెడ్డి, ఉపాధ్యక్షులు ఆలపాటి వెంకటేశ్వర్లు, మిలటరీ క్యాంటీన్ మేనేజర్ గుమ్మడి వెంకటేశ్వరరావు, డాక్టర్ చిట్టితోటి జీవన్ ఉన్నారు.

ఇంటి వద్దకే జగనన్న పరిపాలన

విశాలాంధ్ర-వెలిగండ్ల : మీ ఇంటి వద్దకే జగనన్న పాలన అందిస్తున్నారని కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని వెలిగండ్లలో సర్పంచ్ తాతపూడి సురేష్‌బాబు మాజీ సింగిల్ అధ్యక్షులు పోల్ల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ గడపగడపలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎంతోమంది పాలకులు ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని కానీ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ఏకైక నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని మళ్లీ ఆయన ముఖ్యమంత్రి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దంపతులు రామన మహాలక్ష్మి, తిరుపతి రెడ్డి, నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సహాయం, వైస్ ఎంపీపీలు ఎర్రబోయిన డాక్టర్ భారతి, తాతపూడి మేరీ పుష్ప, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు దాదా సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు గోన జేమ్స్, బిసి సెల్ నాయకులు ఎలుక రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : తెలుగు దేశం పార్టీ క్యాలెండర్ను జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు పమిడి రమేష్ ఆవిష్కరించారు. మండలంలోని శంకరాపురం గ్రామంలో శనివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పమిడి రమేష్ మాట్లాడుతూ కార్యకర్తలకు అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది అందరికీ మంచి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అభినందనలు తెలిపారు. అనంతరం కేకును కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దర్శి టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు చిట్టెం వెంకటేశ్వర్లు. శంకరాపురం సర్పంచ్ కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి. పోలవరం మాజీ సర్పంచ్ మాలెంపాటి మల్లికార్జునరావు. దేవినేని కోటి ఉన్నారు.

రైతులు పత్తిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : రైతులు మారిన సాగు పద్ధతులు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పత్తి పంట సాగులో తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా శనివారం ఆయన లక్కవరం గ్రామంలో పర్యటించి ప్రత్తి పంట పొలాలను పరిశీలించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులను బట్టి పత్తి పంటలో సాధారణంగా పేను బంక, పచ్చ దోమ, పంట చివరి కాలం వరకు వ్యాపించే అవకాశం ఉందని దీనివల్ల పంటకు నష్టం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. పత్తి విత్తిన 50 నుండి 60 రోజుల లోపు రసం పీల్చే పురుగులైన పేను బంక, పచ్చ దోమ, తామర పురుగులు వ్యాపిస్తాయని, అదేవిధంగా పూత దశలో, పింది దశలో పొగాకు లద్దె పురుగు, గులాబీ రంగు పురుగులు ఆశించి పంటను నష్టం కలిగిస్తాయని, వీటిని రైతులు గుర్తించి

తగిన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రసం పీల్చే పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ మందును 1:20 నిష్పత్తిలో నీటిని కలిపి మొక్క 20, 40 ,60 రోజులలో మొక్కకు కాండానికి తగిలే విధంగా బ్రష్‌తో పూయాలని దీనివల్ల రసం పీల్చే పురుగులు నివారించబడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వీరాంజనేయులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

విశాలాంధ్ర-కంభం : గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆర్అండ్‌బి బంగాళాలో ఏర్పాటు చేశారు. సభాధ్యక్షులుగా ఏంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు పానుగంటి షాలేంరాజ్ వ్యవహరించారు. ముఖ్య అతిధులుగా ఏంఆర్‌పీఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ హాజరయ్యారు. మాట్లాడుతూ ఎస్సీ వర్గీ కరణకై ఏర్పడిన ఏంఆర్‌పిఎస్ ఉద్యమం ఒక మాదిగ జాతికే కాకుండా సమాజంలో అనగారిన వర్గాల పక్షాన పోరాటాలను చేస్తుందని, వృద్ధులు, వితంతువులు,

వికలాంగుల కోసం పెన్షన్ పెంచే విధంగా ఉద్యమం చేసి పెన్షన్ పెంచేందుకు దోహదం చేసిందని, సమాజంలో వున్న అన్ని కులాలలోని గుండె జబ్బుల పిల్లల కోసం ఉద్యమం నడిపి ఆరోగ్యశ్రీని సాధించి పెట్టిందని, ఏ వర్గానికి అన్యాయం జరిగినా ఏం ఆర్ పి ఎస్ అండగా వుంటూ వచ్చిందని, హత్యలు, హత్యాచారాలు గావించబడ్డ వారి పక్షాన పోరాటం చేసి వారికి న్యాయం చేసిందని తెలిపారు. అదే క్రమంలో దేశంలో రాజ్యాధి కారం రెండు కులాల చేతుల్లోనే, 85శాతం వున్న ఎస్ సి, ఎస్ టీ,బీసీ,మైనారిటీలు రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంక్ గా ఉపయోగించుకుంటున్నారే తప్పా రాజకీయాలలో వారికి తగిన ప్రాతినిద్యం ఇవ్వడం లేదని అందుకే సామాజిక న్యాయం కోసం మహాజన సోషలిస్ట్ పార్టీని అంది, ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల లోనికి తీసుకొచ్చి రాబోయే ఎన్నికలలో గట్టిపోటీ ఇచ్చే విధంగా నిర్మాణాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంఆర్‌పీఎస్, నాయకులు పులుగుజ్జు ఫ్రాంక్లిన్, కాకర్లమనోజ్, బాడిచెర్ల రమేష్, భాస్కర్,ఆనంద్ మహిళ నాయకురాలు కువ్వారపు జయమ్మ, ప్రభాకర్, జార్జి పాల్గున్నారు.

'యువదళం' విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పెద్దారవీడు : యువ దళం కార్యక్రమానికి యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని దేవరాజు గట్టు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కుమారుడు నారా లోకేష్ బాబు ఈ నెల 27 తేదీన ప్రారంభం కాబోయే యువ గళం కార్యక్రమానికి మండలం నుంచి పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత వ్యవస్థలు అన్నిటిని కూడా బస్సు పట్టించారని జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు వివక్షకు నిర్లక్ష్యానికి గురవుతున్నారని, ప్రభుత్వ విధ్వంసకర విధానాలతో రాష్ట్రంలోని పరిశ్రమలు పురుగు రాష్ట్రాలకు తరలిపోయాయని ప్రభుత్వ విధానాలతో నాలుగు రోజులకొక నిరుద్యోగి ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఈ రాష్ట్రాన్ని మరల అభివృద్ధి పదంలో నడవాలంటే నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టం శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మ గంగరాజు, జడ్డా రవి దొడ్డ భాస్కర్‌రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల అబ్రహం, తిరుమలరెడ్డి చిన్న వెంకటరెడ్డి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి మూడమంచు కొండ గురవయ్య, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పాముల పోలురాజు, సర్పంచి ఆకుల శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ దండ వెంకటేశ్వర రెడ్డి, జవాది రాధాకృష్ణారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి తిరుపాలు, డివి రెడ్డి, బూత్ కన్వీనర్ కోలగట్ల శివారెడ్డి, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వెన్న సుబ్బారెడ్డి, దేవరాజు గట్టు గ్రామ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయ స్థాయికి ఎంపికైన ఒంగోలు కరాటే విద్యార్థులు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : గుంటూరులో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రాంగణంలో శనివారం కరాటేలో విశ్వవిద్యాలయ స్థాయి ఎంపికలు జరిగాయి. ఒంగోలుకు చెందిన జాతీయ కరాటే విద్యార్థులైన ఎం రామకృష్ణ 75 కేజీ కుమితే, కె.ప్రేంకుమార్ -50 కేజీ కుమితే అండ్ కటా జాతీయ విశ్వవిద్యాలయ కరాటే పోటీలకు ఎంపికయ్యారు. ఈ ఎంపిక ప్రక్రియకు హాజరైన ఆంధ్ర ప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ శాస్త్రి, మరియు స్పోర్ట్స్ కరాటే ఆంధ్ర ప్రదేశ్ జనరల్ సెక్రెటరీ కీర్తన, కియో న్యాయ నిర్ణేతలతో పాటు సీనియర్ కరాటే మాస్టర్స్ వెంకటేశ్వరరావు మరియు కరాటే మాస్టర్ నాగేశ్వరావు ఈ కరాటే పోటీలకు హాజరయ్యారు. ఎంపికైన క్రీడాకారులను కరాటే సంఘ గౌరవ అధ్యక్షులు డాక్టర్ గుండవరపు రాఘవ, ప్రతిభ విద్యా సంస్థలు అధినేత నల్లూరి వేంకటేశ్వర్లు, సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురలీకృష్ణ, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ నల్లూరి మోహన్‌రావు, ప్రజా రచయిత డాక్టర్ మోగిలి దేవ తది తరపట్టణ ప్రముఖులు అభినందించారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-సంతమాగులూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయ హాలులో విశాలాంధ్ర దినపత్రిక విలేకరి కాలేశావలి ఆధ్వర్యంలో ఎంపీడీవో ఏం సాంబశివరావు మండల విద్యాధికారి వేమవరం కోటేశ్వరరావు చేతుల మీదుగా విశాలాంధ్ర నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఎంపీడీవో సాంబశివరావు మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక ప్రజల పక్షాన ఉండి అక్షరమే ఆయుధంగా మలుచుకొని ప్రజల సమస్యలు పరిష్కరించడం నేటికీ పోరాడుతూ ప్రజల కొరుకు నిరంతరం శ్రమిస్తూ ప్రజలకు సేవ చేయటంలో ముందుండి పోరాడే పత్రికలు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయ నాయకులు యుటిఎఫ్ వలి ఖాన్, ఎస్టీయు నాయకులు ముస్తఫా, ఏపీటీఎఫ్ శేఖర్‌బాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్త ఆలోచనలతో అడుగులు వేయండి

విశాలాంధ్ర-గుంటూరు : ప్రతిఒక్కరూ గడిచిన సంవత్సరంలో తాము సాధిం చిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని నూతన సంవత్సరంలో కొత్త ఆలోచన లతో, ప్రణాళికలతో లక్ష్యాల వైపు అడుగులు వేయాలని విజ్ఞాన్ సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య సూచించారు. గుంటూరు, పలకలూరు రోడ్‌లోని విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ముందస్తు నూతన సంవ త్సర వేడుకలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాధిక వెల్లడిం చారు. ఎదురైన ఓటములను, అడ్డంకుల్ని అధిగమించి ఆత్మస్థైర్యంతో సాగాలన్నారు.